రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



# భద్రతే ధ్యేయం

## విఘ్నాధిపతి ప్రతిష్ఠలపై ముందస్తు మేల్కొలుపు

**రంగారెడ్డి అర్బన్, సెప్టెంబరు3, ప్రభాతవార్త:** వినాయక చవితి వస్తోందంటే ఆబాలగోపాలనికీ పండుగే. దేవుళ్లకే దేవుడు..దేవుళ్లలో ప్రథముడు, ఆది దంపతుల మొదటి కుమారుడు అయిన గణపతి ఎవరికి ఏ విఘ్నం వచ్చినా తొలగిస్తూ ముక్కోటి దేవలందరి పూజలు అందుకున్నాడని పురాణాలు చెబుతున్నాయి. అందుకే ఆయన ప్రసన్నం కోసం అట్టహాసంగా గణపతి నవరాత్రులను ఎవరి శక్తి మేరకు నిర్వహించి

**ప్రమాదరహితంగా గణేష్ ఉత్సవాలు**

**మండపాలకు పక్కా నిబంధనలు.. అనుమతులు తప్పనిసరి**

**విద్యుత్ తీగలు, వైరింగ్ తనిఖీలు**

**నిమజ్జన ప్రాంతాల్లో ముమ్మర ఏర్పాట్లు**

**దెబ్బతిన్న రోడ్లకు ప్యాచ్‌వర్క్**

**ఊరేగింపు మార్గాల్లో వేలాడే విద్యుత్ తీగల తొలగింపు**

**చెరువుల వద్ద క్రేన్లు, బారికేడింగ్ ఉచిత వైద్య శిబిరాలు**

**ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు, సిసి కెమెరాల నిఘా**

**అధికారులకు కలెక్టర్ ఆదేశం**

తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలు చేయటం పరిపాటి. ఈ నెల 14న వినాయక చవితి నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా గణేష్ ఉత్సవాలకు ముందస్తు ఏర్పాట్లపై దృష్టిసారించారు. ఆయా గ్రామాలలో, పట్టణాలలో ఉత్సవ సమితి నిర్వాహకులు మండపాల నిర్వహణకు కసరత్తు చేస్తున్నారు. అపార్ట్‌మెంట్‌లు, కూడళ్ల వద్ద ఎంత ఎత్తున విగ్రహాలు ఏర్పాట్లు చేయాలి? నవరాత్రులలో ఎన్ని రోజులు నిర్వహించాలి అనే అంశాలపై అంతర్గతంగా కమిటీలు వేసుకుని చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం కూడా అప్రమత్తమైంది. గత ఏడాది పలు మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాల నేపథ్యంలో విషాద ఛాయలు అలుముకున్న నేపథ్యంలో ఈసారి అధికారులు అన్ని విధాల కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవటానికి సమాయత్తమవుతున్నారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గణేష్ చవితి ఉత్సవాల ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయితో కలిసి డీసీపీలు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ అధికారులు, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.


**శాఖల మధ్య సమన్వయం తప్పనిసరి**

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ఎలాంటి ప్రమాదాలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. గత ఏడాది పలు మండపాల వద్ద జరిగిన విద్యుత్ ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఉత్సవ మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు తప్పనిసరిగా అధికారుల అనుమతులు పొందాలని, వైరింగ్ మరియు ట్రాన్స్ ఫార్మర్ల కనెక్షన్లను విద్యుత్ శాఖ నిపుణులతో క్షుణ్ణంగా తనిఖీ చేయించాలని సూచించారు.

**శోభాయాత్ర మార్గాల్లో ప్రత్యేక దృష్టి**

సెప్టెంబరు 24న జరిగే నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి గణేష్ శోభాయాత్ర సాగే మార్గాల్లో దెబ్బతిన్న రోడ్లకు వెంటనే ప్యాచ్‌వర్క్ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మార్గమధ్యలో వేలాడుతున్న విద్యుత్ తీగలు, వంగిన చెట్లను తొలగించాలని తెలిపారు. నిమజ్జనం జరిగే చెరువులు, జలాశయాల వద్ద

>>2




# యాప్‌రే!

**రైతులను వేధిస్తున్న డిజిటల్ భూతం**

**యాప్‌లో యూరియా నమోదుపై అవగాహన శూన్యం**

**గ్రామాలలో 25 రోజులుగా అన్నదాతల అవస్తలు**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** సంబురంగా సాగు చేసుకోవాల్సిన రైతులు ఇప్పుడు యాప్‌లతో కుస్తీ పట్టాల్సిన పరిస్థితి నెలకొంది. దీని కోసం ప్రత్యేకంగా పెద్ద సెల్‌ఫోన్లు కొనాల్సి వస్తోంది. రసాయనిక ఎరువుల పంపిణీని సులభతరం చేయడానికి, పక్కదారి పట్టకుండా నిరోధించడానికి ప్రభుత్వం తీసుకువచ్చిన డిజిటల్ విధానం రైతులకు కొత్త చిక్కులు తెచ్చింది. ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ (ఎఫ్ఎఫ్ఎస్) యాప్‌పై ఇంకా అవగాహన రాక రైతన్నలకు పూర్తిస్థాయిలో యూరియా దక్కడం లేదు. గత నెల 6 నుంచి అమలులోకి వచ్చిన యాప్ వల్ల రైతన్నలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. రైతుల వద్ద స్మార్ట్ ఫోన్లు లేనకపోవడం వల్ల ఈ పరిస్థితి నెలకొన్నది. ఆరుగాలం శ్రమించే రైతన్నలు స్మార్ట్ ఫోన్లు కొనుగోలు చేయలేని పరిస్థితిలో ఉండగా కేంద్రం ప్రవేశపెట్టిన ఈ యాప్ వల్ల చిక్కులు పడుతున్నారు. ఎరువుల విక్రయాలను పారదర్శకంగా చేపట్టాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం నూతన డిజిటల్ విధానాన్ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారా ఎరువుల విక్రయాలు చేపట్టి సబ్సిడీ ఎరువులను పారదర్శకంగా పంపిణీ చేయాలని ప్రభుత్వ లక్ష్యం. పైలెట్ ప్రాజెక్టు కింద తెలంగాణలో వికారాబాద్ సహా పది జిల్లాలు ఎంపికయ్యాయి.

సుమారు 25 రోజులుగా రైతులు పడుతున్న అవస్తలు వర్ణనాతీతం. పట్టణాల్లో ఫర్టిలైజర్స్ దుకాణాలు అధికంగా ఉండగా గ్రామీణ ప్రాంతాల్లో చాలా తక్కువగా ఉన్నాయి. దీనివల్ల రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. యాప్‌పై అవగాహన ఉన్న రైతులు ఉదయాన్నే యూరియా బుక్ చేసుకుంటున్నారు. దీనివల్ల కొద్ది వ్యవధిలోనే స్టాక్ ఖాళీ అవుతోంది. ఇది వరకు యూరియాను డీసీఎంఎస్, ఎఫ్ఏసీఎస్, హాకా, ఆగ్రో కేంద్రాల్లో రైతులకు సరిపడా అందుబాటులో ఉండేది. యాప్ అమలులోకి వచ్చిన తర్వాతనే కొరత ఏర్పడింది. అంతేకాకుండా ఆయా సెంటర్లకు యూరియా రవాణా ఛార్జీల భారాన్ని ప్రభుత్వమే భరించగా ఇపుడా పరిస్థితి లేక ఈ సంస్థలలో స్టాకు ఏర్పాటు చేయడం లేదు. రైతులకు నిత్యం ఎంత యూరియా అవసరమనే వివరాలను కూడా వ్యవసాయ అధికారులు వెల్లడించం లేదు.

**ఎరువుల కొనుగోలు కష్టాలు తీర్చాలి**

**ధారూర్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** ధారూర్ మండలంలో రైతులకు ఎరువుల కొనుగోళ్లలో ఎదురవుతున్న తీవ్ర ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ అధికారికి గురువారం వినతిపత్రం అందజేశారు. రైతులకు డిపిఐ, యూరియా, కాంప్లెక్స్ ఎరువులను యాప్ లో బుక్ చేసుకోవడానికి స్థానికంగా ఉన్న షాపులకు మాత్రమే అనుమతి ఇవ్వడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఏ షాపులోనూ కాంప్లెక్స్ ఎరువులు అమ్మడం లేదని, డిపిఐ, యూరియా కూడా రైతులకు సరిపడా సరఫరా కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా వికారాబాద్ షాపుల్లోనూ రైతులు ఎరువులు కొనుగోలు చేసేందుకు అనుమతి కల్పించాలని వారు డిమాండ్ చేశారు.



వ్యవసాయ అధికారికి వినతి పత్రం అందజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

# సిఎం పర్యటనకు అంతా సిద్ధం

**నేడు, రేపు కొడంగల్‌లో బస**

**నియోజకవర్గంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం**

**కొడంగల్/ దౌల్తాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి 4,5 తేదిల్లో వికారాబాద్‌న జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో నిర్వహించనున్న కార్యక్రమాలను విజయవంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. సిఎం కార్యక్రమం ఏర్పాట్లపై గురువారం కొడంగల్ కడా కార్యాలయంలో జిల్లా స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వమించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంభందించిన ఏర్పాట్లు, బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, ప్రజల రాకపోకలు, వేదిక ఏర్పాట్లు, తాగునీరు, పారిశుధ్యం విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు తదితర అంశాలపై శాఖ వారిగా సమీక్షించారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమ ప్రాంగణంలో భద్రతా చర్యలను పటిష్టంగా చేపట్టాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. అన్ని ఏర్పాటను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, కార్యక్రమం సజావుగా జరిగేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఉమాశంకర్‌ప్రసాద్, వెంకటాచారి, ఇంచార్జ్ ఎస్పీ పరిషత్ పంకజ్, అడిషనల్ ఎస్పీ రాజేష్‌మీనా, పోలీసు అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు కొడంగల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి ప్రారంభించనున్న ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్, ప్రాధమిక పాఠశాల బాయ్స్, గర్ల్స్, స్విమ్మింగ్ పూల్, క్రిటికల్ కేర్ ఆసుపత్రిలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, ముఖ్యమంత్రి ప్రారంభించనున్న ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. దౌల్తాబాద్ మండలం గోకఫస్లావాద్ గ్రామంలో నిర్మిస్తున్న మహాత్మా జ్యోతిబాపూలే బీసీ రెసిడెన్షియల్ స్కూల్ నూతన భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గోకఫస్లావాద్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ప్రాంతాన్ని కలెక్టర్ పరిశీలించారు.





హెలిప్యాడ్ ప్రాంతాన్ని, గోకఫస్లావాద్‌లో బిసి రెసిడెన్షియల్ నూతన భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ దీపక్ తివారి



షాద్‌నగర్‌లో జరిగిన కాంగ్రెస్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్

**అసెంబ్లీకి రాని కెసిఆర్‌పై...**

# రూ.21 కోట్లు ఖర్చు ఎందుకు?

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ధ్వజం**

**షాద్‌నగర్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రానికి కాపలా కుక్కలా ఉంటానని చెప్పిన కేసీఆర్ గత వెయ్యి రోజులుగా ఫామ్ హౌస్‌కే పరిమితం అయ్యారని తెలంగాణ కాపలా కుక్క ఎక్కడికి వెళ్లిందని? షాద్‌నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ బిఆర్ఎస్ పార్టీ తీరుపై భగ్గుమన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో గురువారం యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ అందేమోహన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ప్రదర్శన, సభను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి స్థానిక చౌరస్తా వరకు ప్లకార్డులతో ఊరేగింపుగా కాంగ్రెస్ ప్రదర్శన నిర్వహించారు. ఫామ్ హౌస్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ లిక్కర్ తాగుతున్నట్టు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ నాయకులు రోడ్డుపై వాటిని చెప్పులతో కొడుతూ ఊరేగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి 365 రోజులు ఉద్యో గానికి హాజరు కాకపోతే డిస్మిస్ చేస్తారనీ మరి కేసీఆర్‌ను ఏం చేయాలని ప్రశ్నిం చారు. ప్రతిపక్ష నాయకుడి హోదా ఉన్నందుకు ఆయనకు ఇన్ని రోజులు సెక్యూరిటీ, ఇల్లు, బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు తదితర వసతుల కోసం ప్రభుత్వం రూ.21 కోట్లు ఖర్చు చేసిందన్నారు. కేసీఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలనీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ డిమాండ్ చేశారు. ఆయన రాజీనామా కోరుతూ ప్రజలు ఊరూరా ఉద్యమాలు చేయాలనీ కాంగ్రెస్ కార్యకర్తలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

**భిన్నత్వంలో ఏకత్వం**




కృష్ణుడు,గోపికల వేషధారణలో ముస్లిం చిన్నారులు
మతసామరస్యాన్ని చాటిన ఎలుగొండగూడ ప్రభుత్వ పాఠశాల

# కమ్మదనం గురుకుల టీచర్‌పై వేటు

**అన్ని కోణాల్లో దర్యాప్తు జరపాలి**

**రాజకీయ, ప్రజాసంఘాల డిమాండ్**

**అశ్విని ఆత్మహత్యకు నిరసనగా గురుకుల పాఠశాల ముట్టడి**

**షాద్‌నగర్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** కమ్మదనం గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్న గిరిజన విద్యార్థిని అశ్విని ఆత్మహత్య వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఈ ఘటనకు సంబంధించి పాఠశాలలో ఇంగ్లీష్ లెక్చరర్‌గా పని చేస్తున్న శ్యామలను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అశ్విని ఆత్మహత్య చేసుకున్న రోజున ఇంగ్లీష్ లెక్చరర్ శ్యామల క్లాస్ నిర్వహిస్తున్న సమయంలోనే ఆమె తరగతి గది నుంచి బయటకు వెళ్లినట్లు అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. అనంతరం అశ్విని తన పడకగదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. విద్యార్థిని క్లాస్‌రూమ్ నుంచి వెళ్లిపోతున్న విషయాన్ని క్లాస్ టీచర్ గమనించకపోవడం, ఆమె భద్రతపై పర్యవేక్షణ లోపించడం తదితర అంశాలను అధికారులు పరిశీలించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో విచారణ పూర్తయ్యే వరకు శ్యామలను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.



ధర్నా చేస్తున్న ఎల్‌హెచ్‌పిఎస్, ఎబివిపి, ఎస్ఎఫ్ఐ, బిఆర్ఎస్, జనసేన సంఘాల నేతలు

**ఎన్నో అనుమానాలు ఉన్నాయ్**

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూక్‌నగర్ మండలం కమ్మదనం ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన గిరిజన విద్యార్థిని ముడా వత్ అశ్విని మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) ఇచ్చిన పిలుపు మేరకు గురువారం కమ్మదనం గురు కుల పాఠశాలను గిరిజన, విద్యార్థి సంఘాల నాయకులు ముట్టడించారు. గురుకుల పాఠశాల ఎదుట ధర్నాకు దిగారు. ఈ ఆందోళనలో ఎస్ఎఫ్ఐ, ఏబీవీపీ, జనసేన, యువసేత తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు. అశ్విని మృతి ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని, ఘటనకు సంబంధించి తమకు అనేక అనుమానాలు ఉన్నాయని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. రాంబాల్ నాయక్ ఆరోపించారు. అశ్విని మృతికి సంబంధించిన ప్రతి అంశాన్ని అన్ని కోణాల్లో పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

**గురుకులాలల్లో ఇప్పటికి 150 మంది మృతి**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గురుకులాల్లో వివిధ పరిస్థితుల్లో సుమారు 150 మంది విద్యార్థులు మృత్యువాత పడ్డా రని రాంబాబు నాయక్ ఆరోపించారు. విద్యార్థులు అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందుతుంటే ఇవి ప్రభుత్వ హత్యలేనని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.

**ప్రిన్సిపాల్ మందలింపులే కారణం?**

అశ్వినిని ప్రిన్సిపల్ తీవ్రంగా తిట్టి, మందలించడం వల్లే ఆమె ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని ఆయన ఆరోపించారు. గతంలోనూ ఇక్కడ ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటనలు చోటు చేసుకున్నాయని రాంబాబు నాయక్ తెలిపారు. గురు కుల పాఠశాలలో విద్యార్థుల భద్రత కోసం సీసీ కెమెరాలు ఎందుకు ఏర్పాటు చేయలేదని రాంబాబు నాయక్ ప్రశ్నించారు.

**అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తాం: ఏసిపి**

కమ్మదనం ప్రభుత్వ గురుకుల పాఠశాలలో మృతి చెందిన అశ్వని ఉదంతంపై విద్యార్థి సంఘాలు, గిరిజన నాయకులతో షాద్‌నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ మాతట్లాడారు. వారు లేవనెతినతన అంశా లన్నింటినీ పోలీసులు పరిగణనలోకి తీసుకుంటారని తెలిపారు. అశ్విని మృ తిపై బంధువులు చేసిన ఫిర్యాదులను కూడా స్వీకరించి, వాటి ఆధారంగా పూర్తిస్థాయిలో విచారణ జరు పుతామని స్పష్టం చేశారు. అశ్విని మృతి ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తామని ఏసీపీ తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, సిపిఎం నేతలు రాజు నాయక్ ఈశ్వర్ నాయక్ శ్రీను నాయక్ తదితరు లు పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సంఘటనపై ఆరా తీశారు.



ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న షాద్‌నగర్ ఏసిపి

**ఆత్మహత్యకు ముందు ఏడుస్తూ వెళ్లింది..**

అశ్వని తన వ్యక్తిగత విషయాలను ఎవరితోనూ పంచు కునేది కాదని పాఠశాల విద్యార్థినులు చెప్పారు. అశ్విని మృతికి గల కారణాలు తమకు పూర్తిగా తెలియవని, అయితే ఆత్మహత్యకు ముందు ఆమె ఏడ్చుకుంటూ డార్మెటరీ వైపు వెళ్లడాన్ని కొందరు విద్యార్థినులు చూ శారని వెల్లడించారు.


# ఆధారాలను ధృవీకరించుకున్నాకే పరిష్కారం

**సర్ నోటీసుల హియరింగ్‌పై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి స్పష్టీకరణ**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** అర్హులైన (ఖచ్చితమైన) ఓటర్లను నిర్ధారించే ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌ను ఆయన సందర్శించారు. జిల్లా కలెక్టరేట్ పక్కన ఉన్న ఈవిఎంల, వివిప్యాట్స్ నిల్వ ఉంచిన భద్రపరిచిన గోదాంను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో, రాష్ట్ర ఎన్నికల అదనపు అదికారి వాసం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డిలతో కలిసి ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్‌రెడ్డి ఈవిఎంలను, వివిప్యాట్స్‌ను తనిఖీ చేసి పరిశీలించారు. ఆ తరువాత ఎస్ఐఆర్ రెండవ దశ ప్రక్రియ ఓటర్లకు నోటీసుల హియరింగ్ ప్రక్రియలో భాగంగా పరిశీలించటానికి కీసర మండలంలోని నర్సంపల్లిని, మేడ్చల్ మండలంలోని మునీరాబాద్‌ను, దుండిగల్ మండలంలోని దొమ్మర పోచంపల్లి గ్రామాలను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్‌రెడ్డి వారితో కలిసి సందర్శించి ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఓటును నిర్ధారించే ప్రక్రియ, ఎన్నికల సంఘం నిర్ధారించిన ధృవీకరణ పత్రాల సమర్పణ, క్షేత్రస్థాయిలో సహాయం, రికార్డుల పరిశీలన, ధృవీకరణ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)-2026 నోటీసుల హియరింగ్, పరిష్కారం ఖచ్చితమైన ఓటర్లను నిర్ధారించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధి కారులను ఆయన ఆదేశించారు. జిల్లాలో ఓటర్ల జాబితాలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) హియరింగ్ ప్రక్రియను నిబంధనల మేరకు పకడ్బందీగ, పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలను, సూపర్‌వైజర్లను, బిఎల్ఓలను ఆయన ఆదేశించారు. జిల్లా మ్యాపింగ్ జరగకుండా ఉన్న ఓటర్లు, ఓటరు కార్డులో ఉన్న వ్యత్యాసాల కేటగిరిలకు సంబంధించిన రికార్డులు, దరఖాస్తుల ధృవీకరణ ప్రక్రియను పకడ్బందీగ చేపట్టాలని, నోటీస్ అందిన ఓటర్లు హియరింగ్‌కు హాజరయ్యే అభ్యర్థుల వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి, అవసరమైన ఆధారాలను ధృవీకరించిన అనంతరం మాత్రమే తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు. అర్హత కలిగిన ఓటర్ల వివరాలు క్రమపద్ధతిలో నమోదు అయ్యేలా, సంబంధిత పత్రాల పరిశీలనలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసేందుకు తగినంత సిబ్బందిని నియమించి రోజువారీ లక్ష్యాలను, ప్రామాణిక విధానాలు, సమగ్ర కార్యచరణ ప్రణాళికతో పనులను కొనసాగించాలని సూచించారు.



సర్ ప్రక్రియను పరిశీలిస్తున్న సుదర్శన్‌రెడ్డి



తనిఖీ చేస్తున్న సిఎండి జితేష్ వీ పాటిల్

**స్వయంగా స్తంభం ఎక్కి**

# సిఎండి తనిఖీ

**బస్తీ బాటలో జితేష్ వీ పాటిల్**

**చేవెళ్ల, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వీ పాటిల్ అన్నారు. ప్రజా బాట - బస్తీ బాట కార్య క్రమంలో భాగంగా గురువారం చేవెళ్ల సెక్షన్ పరిధిలోని మల్కాపుర్ గ్రామాన్ని సీఎండీ సంద ర్శించి, విద్యుత్ సరఫరా

>>2


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సి.నారాయణరెడ్డి

## భద్రతే ధ్యేయం
(మొదటి పేజీ తరువాయి)

అవసరమైన సంఖ్యలో క్రేన్లు, బారికేడింగ్, వెలుతురు కోసం లైటింగ్, మొబైల్ టాయిలెట్లు మరియు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. మండపాల వద్ద పారిశుద్ధం, ఫాగింగ్ చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని, శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు, అదనపు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శారదా దేవి, మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి శశిధర్, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి చైర్మన్ నిరంజన్, సెక్రటరీ సాయికిరణ్ చారి, వైస్ ప్రెసిడెంట్ టి.ఆనంద్ గౌడ్, ఆర్డీఓలు శ్రీనివాస్ రెడ్డి,శ్రీధర్, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ అధికారులు, ఆర్అండ్బీ అధికారులు, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ తదితర నాయకులు

## రూ.10 లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులకు శ్రీకారం

**ధారూర్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** ధారూర్ మండల కేంద్రంలో విబిజి రామ్‌జి నిధుల నుంచి 10 లక్షల వ్యయంతో జిల్లా పరిషత్ పాఠశాల నుండి నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ ప్రమీల గౌడ్, ఉప సర్పంచ్ జాంగిర్ డిసిసి కార్యదర్శి బాబా ఖాన్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పనులు పూర్తి చేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ పటేల్ అమరేశ్వర్, సీనియర్ నాయకులు బుజ్జా గౌడ్, బోయిన అంజయ్య, మాజీ ఉపసర్పంచ్ యూనిస్ ఇబ్రహీం, టౌన్ అధ్యక్షుడు మల్లేశం, నాయకులు ఎల్. అశోక్, కిరణ్ కుమార్, సాయి, సంగమేశ్వర్, వార్డు సభ్యులు శ్రీశైలం, శివకుమార్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

## పోటీ పరీక్షలకు స్టడీ మెటీరియల్ దోహదం

**వికారాబాద్, ప్రభాతవార్త :** ఏకేఆర్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం ఏకేఆర్ అధ్యాపకులచే రచించబడిన కానిస్టేబుల్, ఎస్ఐ, ఎఫ్‌బీఓ, ఇతర పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు నాణ్యమైన, సమగ్రమైన స్టడీ మెటీరియల్ అందించాలనే ఉద్దేశంతో ఏకేఆర్ స్టడీ సర్కిల్ ఈ పుస్తకాలను రూపొందించడం అభినందనీయమని మంత్రి కొనిడారు. అభ్యర్థుల పరీక్షా సన్నద్ధతకు ఈ పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని, నిరుద్యోగ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏకేఆర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ బీవీ రమణ, స్రవంతి, రైట్ ఛాయిస్ చైర్మన్ మెండం కిరణ్, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ ఆకెళ్ల రాఘవేంద్ర పాల్గొన్నారు.

## ఓఆర్ఆర్‌పై రోడ్డు ప్రమాదం: ఒకరు మృతి

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా బొంగులూరు ఔటర్ రింగ్ రోడ్ టోల్ ప్లాజా ఎగ్జిట్ నంబర్-13 వద్ద గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కూరగాయల లోడుతో వెళ్తున్న మహీంద్రా బొలెరో వాహనం ముందుగా వెళ్తున్న ఇనుప రాడ్లతో లోడైన టస్కర్ వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టడంతో బొలెరో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు.వివరాల్లోకి వెళితే... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంద్యాల జిల్లా డోన్ మండలం దేవరబండ గ్రామానికి చెందిన కోటకొండ శివ (22) మహీంద్రా బొలెరో వాహనం నంబర్ ఏపీ 39 డబ్ల్యూజీ 6841లో కూరగాయల లోడుతో డోన్ నుంచి వరంగల్ జిల్లా పరకాల వైపు ప్రయాణిస్తున్నాడు.ఈ క్రమంలో బొంగులూరు వైపు ఉన్న ఓఆర్ఆర్ టోల్ ప్లాజా ఎగ్జిట్ నంబర్-13 వద్దకు చేరుకోగానే,అదే మార్గంలో ముందుగా ఇనుప రాడ్ల లోడుతో వెళ్తున్న టస్కర్ వాహనం నంబర్ టీఎస్ 12 యూసీ 2823ను బొలెరో వాహనం వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది.ప్రమాదం తీవ్రత ఎక్కువగా ఉండటంతో బొలెరో డ్రైవర్ కోటకొండ శివ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి మేనమామ నాగేశ్వరరావుకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాద సమాచారం అందుకున్న సంబంధిత అధికారులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

## సమస్యల పరిష్కారానికి చర్యలు: కమిషనర్

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను పరిష్కరించి అవసరమైన సౌకర్యాలను కల్పించాలని మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని ఎన్ఎఫ్ సీనగర్‌లో ఆయన గురువారం పర్యటించి వివిధ మున్సిపల్ కార్యకలాపాలు, అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఎస్‌పేటి పనితీరు, ఎఫ్‌ఆర్ఎస్ అప్‌డేషన్, అలాగే బిల్డింగ్ పర్మిషన్ల స్థితిగతులను కమిషనర్ సమీక్షించారు. ప్రధాన రహదారులు, అంతర్గత రహదారుల్లో ఉన్న గుంతలు, ప్యాచ్‌వర్క్ సమస్యలను కూడా పరిశీలించి, సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ అల్లూరి వాణిరెడ్డి, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మెడబోయిన వెంకటేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు కష్టాల సమయంలో వేడుకలా..?

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రైతులకు రైతు భరోసా 3వ విడత నిధులు ఇవ్వకుండా, రైతులకు రుణమాఫీ అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వెయ్యిరోజుల పాలన వేడుకలు నిర్వహించడం విడ్డూరంగా ఉందని ఘట్‌కేసర్ మండల రైతు ఋణమాఫీ సాధన సమితి కన్వీనర్ కంట్లం గౌరీశంకర్ అన్నారు.

## వ్యక్తిగత వివాదాలకు రాజకీయ రంగు పులమొద్దు

**షాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** పెద్దవేడు గ్రామంలో భూ వివాదానికి సంబంధించి రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణను బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీల మధ్య జరిగిన గొడవగా పేర్కొనడం సరికాదని షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడుపల్లి పెంటారెడ్డి అన్నారు. ఇది పూర్తిగా స్థానికంగా రెండు వర్గాల మధ్య ఏర్పడిన సమస్య అని తెలిపారు.

**ప్రజాపాలనతో తెలంగాణకు ప్రగతి**

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 1000 రోజుల ప్రజాపాలనలో తెలంగాణ సంక్షేమం, సామాజిక న్యాయం, మౌలిక వసతుల రంగాల్లో ముందుకు సాగుతోందని షాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుడుపల్లి పెంటారెడ్డి అన్నారు.

# ప్రజాపాలన చూసి జీర్ణించుకోలేకే యాగీ

### ఎన్ని కుట్రలు చేసినా ప్రజల విశ్వాసాన్ని పొందలేరు

### బిఆర్ఎస్ ధర్నాలకు కాంగ్రెస్ కౌంటర్


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

**ఆమనగల్లు,సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** ప్రజా ఛీత్కారంతో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ పార్టీ ఉనికిని కాపాడుకోవడానికి ప్రజామోద్యపాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కుట్రలు పన్నుతుందని టిపిసిసి సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. అధికార దాహంతో బిఆర్ఎస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసిన ప్రజల విశ్వాసాన్ని పొందలేదని ఆయన తెలిపారు. పదేళ్ళ పాలనలో కేసీఆర్ ఫామ్‌హౌస్ పాలన సాగించి రాష్ట్రాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించాడని, దానికి బదులుగా ప్రజలు తగిన బుద్ధి చెప్పిన కూడా తనలో మార్పురాకుండా ఫామ్‌హౌజ్‌కే పరిమితమయ్యాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ 1000రోజుల పాలనపై బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఆమనగల్లు కాంగ్రెస్ బ్లాక్ సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మార్కెట్ యార్డులో బ్లాక్ సమితి అధ్యక్షుడు యాటనర్సింహ్మముదిరాజ్ అధ్యక్షతన బుధవారం మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్, డిసిసి ఉపాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, పార్టీ శ్రేణులతో కలిసి టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. ఫామ్ హౌస్‌కే పరిమితమైన విపక్షనేత కేసిఆర్‌కు క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని, చూసి జీర్ణించుకోలేని గులాబీ పార్టీ అడుగడుగున అవంతాలు సృష్టిస్తున్నదన్నారు. మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్, కడ్తాల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్, ఆమనగల్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్వారీ శివలింగం, మార్కెట్ డైరెక్టర్ వసుపుల శ్రీశైలం, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, కోఆప్షన్ సభ్యుడు ఖాదర్, ఆదివాసి రాష్ట్ర నాయకుడు కృష్ణ నాయక్, జిల్లా మండల నాయకులు కాలే మల్లయ్య, గాజుల శ్రీనివాస్, ఫరీద్, ప్రసాద్, కరీం, డేవిడ్, రమేష్, తిరుపతి, మహేష్, రాజేందర్, బాలు, శ్రీను నాయక్, శ్రీ పాల్, కొండల్ రెడ్డి, నాజర్, అలీమ్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారికి వినికిడి యంత్రం అందజేత

**ధారూర్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** ధారూర్ మండల పరిధిలోని నాగసమందర్ గ్రామానికి చెందిన 4 ఏళ్ల బాలుడు కత్తెర అఖిల్ వినికిడి సమస్యతో బాధపడుతుండగా, స్పెషల్ ఎడ్యుకేటర్ మార్క యాకాంతం చొరవ తీసుకుని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన అధికారులు అత్యాధునిక వినికిడి యంత్రాన్ని మంజూరు చేయగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుక్కింద కాంప్లెక్స్ హెచ్ఎం కడియాల చంద్రశేఖర్ గురువారం చిన్నారి తల్లిదండ్రుల సమక్షంలో దానిని అందజేశారు. దివ్యాంగుల పట్ల సానుభూతి కాకుండా సహాయం అందించడమే నిజమైన మానవసేవ అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ఎంపికకు కసరత్తు

**కోట్‌పల్లి, సెప్టెంబరు, 3 ప్రభాతవార్త :** కోట్‌పల్లి మండల వనరుల కేంద్రంలో గురువారం నాడు మండల విద్యాధికారి చంద్రప్ప వివిధ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించి మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు మండలం బెస్టు టీచర్ అవార్డు ఎంపికకు సంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చించారు. విధి విధానాలు అర్హతల ప్రకారం ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

## నీటిని పొదుపుగా వాడాలి

**షాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** నీటిని పొదుపుగా వినియోగించి భవిష్యత్ తరాలకు నీటి ఇబ్బందులు లేకుండా చూడాలని చందనవెల్లి గ్రామ సర్పంచ్ చేవెళ్ల నవనీత స్వామి అన్నారు. షాబాద్ మండల పరిధిలోని చందనవెల్లి గ్రామ పంచాయతీ, మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ సమీపంలో గురువారం హర్ ఘర్ జల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మిషన్ భగీరథ డీఈఈ టి.హారిక, ఏఈ బి.వెంకటేశ్వరరావుతో కలిసి సర్పంచ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో నీటిని పొదుపుగా వినియోగిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీశైలం, వార్డు సభ్యులు శ్రీహరి, కలమ్మ, వెంకటేష్, సాయి కిరణ్, అనసూ యమ్మ, శిరీష, రాఘవాచారి, రమేష్, వెంకటేష్, గీత, యాదయ్య, రామస్వామి, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.


కార్డులను అందజేస్తున్న ఎమ్మెల్యే శంకర్

## స్మార్ట్ కార్డులను దుర్వినియోగం చేయొద్దు

**షాద్‌నగర్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** ఒకప్పుడు రేషన్ కార్డుల వ్యవస్థను వెలుగులోకి తెచ్చి నిరుపేదల కడుపు నింపిన కాంగ్రెస్ ఈరోజు స్మార్ట్ కార్డుల పంపిణీ ద్వారా మరో అడుగు ముందుకు వేసిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డిగూడెం గ్రామంలో స్మార్ట్ కార్డుల కంపెనీ కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్రం వచ్చిన తర్వాత రేషన్ వ్యవస్థను తీసుకువచ్చిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. అదేవిధంగా తెలుగుదేశం అధినేత ఎన్టీ రామారావు అడుగు పెట్టాక రెండు రూపాయలకు కిలో బియ్యంతో ఈ వ్యవస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలని ప్రదర్శించారు. కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల గురించి ఆలోచిస్తుందని, దీనిని గుర్తించాలని పేర్కొన్నారు. స్మార్ట్ కార్డులను దుర్వినియోగం చేయవద్దని సూచించారు. తెలుగుదేశం మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు, ఎమ్మార్వో నాగయ్య, పిఎసిఎస్ చైర్మన్ చల్లా శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, గ్రామ సర్పంచ్ ప్రవీణ్, ఉప సర్పంచ్ లింగారెడ్డిగూడెం అశోక్, చెంది తిరుపతిరెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.


పంట పొలాల వద్ద రైతులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

## యాప్‌లతో రైతులను వేధించకండి

**పెద్దేముల్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** యాప్‌లు, ఓటిపిల పేరుతో అన్నదాతను కార్యాలయాల చుట్టు తిప్పడం ఎంతవరకు సమంజసమని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ప్రశ్నించారు. స్మార్ట్ ఫోన్‌లేని రైతుల పరిస్థితి ఎమిటని, సాంకేతిక పరిజ్ఞానం తెలియని రైతుల పంటను ఎవరు కాపాడుతారని ఆగ్రహం వ్యక్తంచేశారు. గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలో నిర్వహించిన బిఆర్ఎస్ రైతు సదస్సు అనంతరం పొలాల దగ్గర ఉన్న రైతుల వద్దకు మాజీ ఎమ్మెల్యే వెళ్ళి పంటల పరిస్తితులను అడిగి తెలు సుకున్నారు. తమకు సకాలంలో ఎరువులు దొరకడం లేదని, యాప్ ద్వారా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, దీంతో పంటలు దెబ్బతిని తాము తీవ్రంగా నష్టపోవలసి వస్తుందని మాజీ ఎమ్మెల్యేకు రైతులు విన్నవించారు.

**హామీలు కొండంత..అమలు గోరంత..**

కొండంత హామీలను ఇచ్చి గోరంత అమలు చేసి రైతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం మొండి చెయ్యి చూపిందని బిఆర్ఎస్ పార్టీ తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ 1000 రోజల విఫల పాలనపై గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలో నిర్వహించిన బిఆర్ఎస్ రైతు సదస్సుకు మాజీ ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు కోహీర్ శ్రీనివాస్, మండల ఉపసర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు డివై ప్రసాద్, సర్పంచ్ డివై నర్సిములు, సీనియర్ నాయకులు రుద్రారం గోపాల్‌రెడ్డి, అడ్కిచెర్ల జనార్ధన్‌రెడ్డి, మారెపల్లి వెంకట్‌రెడ్డి, రుక్మాపూర్ రమేష్, వెంకటేష్ చారీ, చిట్లపల్లి అంజయ్య, డీలర్ అంజయ్య, మన్‌సాన్‌పల్లి రవినాయక్, వీరప్ప, ధన్‌సింగ్, రాజురెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నవప్రారంభానికి ముస్తాబైన సీతారామచంద్రస్వామి బాలాలయం

## సీతారాంపూర్‌లో 5న బాలాలయం ప్రారంభం

**షాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** షాబాద్ మండలం సీతారాంపూర్ గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పునర్నిర్మాణంలో భాగంగా ఈ నెల 5న బాలాలయం ప్రారంభించనున్నట్లు గురువారం దేవాదాయశాఖ ఈఓ శ్రీనివాస్ శర్మ, గ్రామ సర్పంచ్ తోపుగొండ పావని చెన్నయ్య తెలిపారు. శనివారం ఉదయం తొమ్మిది గంటలకు బాలాలయం ప్రారంభించిన అనంతరం స్వామివారి విగ్రహాలను తరలించే కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామస్తులు పాల్గొనాలని కోరారు.


అభ్యర్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ దీపక్ తివారి

## మాక్ టెస్టులతో పరీక్షలలో ఉత్తమ ఫలితాలు

**కొడంగల్,సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** కొడంగల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కానిస్టేబుల్ నియామక పరీక్షకు కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులతో కలెక్టర్ దీపక్ తివారీ గురువారం ముఖాముఖిగా మాట్లాడారు. అభ్యర్థుల విద్యా నేపథ్యం, కోచింగ్ ద్వారా అందుతున్న శిక్షణ, ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు నిరంతర సాధన, క్రమశిక్షణ, సమయ పాలన ముఖ్యమని సూచించారు. కానిస్టేబుల్ పరీక్షలో మంచి ర్యాంకు సాధించే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని, ప్రతిరోజు నిర్ణీత సమయాన్ని కేటాయించి ప్రస్తుత అంశాలు, సాధారణ, జ్ఞానం, అంకగణితం, రిజనింగ్ తదితర అంశాలపై పట్టు సాధించాలని కలెక్టర్ సూచించారు. గత ప్రశ్నపత్రాలను సాధన చేయడంతో పాటు మాక్ టెస్టులు రాయడం ద్వారా పరీక్షలో సమయపాలన, వేగం, కచ్చితత్వాన్ని పెంచుకోవాలని తెలిపారు. అభ్యర్థులు తమ లక్ష్యాన్ని నిర్దేశించుకొని, ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షకు సిద్ధం కావాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్,డీఆర్ఓ అనిత, కోచింగ్ సెంటర్ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వయంగా స్తంభం ఎక్కి సిఎండి తనిఖీ
(మొదటి పేజీ తరువాయి)

వ్యవస్థ, నిర్వహణ పనులు మరియు క్షేత్రస్థాయి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం విద్యుత్ శాఖ సిబ్బంది భద్రతా ప్రమాణాలను పరిశీలించేందుకు టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వీ పాటిల్ స్వయంగా విద్యుత్ స్తంభం ఎక్కి నిర్వహణ పనుల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత పటిష్టం చేసి, రైతులకు, గృహ మరియు వాణిజ్య వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్‌ను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల ప్రాంతంలో 33 కేవీ మరియు 11 కేవీ విద్యుత్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో డ్రోన్ సర్వే నిర్వహించి నెట్‌వర్క్ మ్యాపింగ్ చేపట్టనున్నామన్నారు. చేవెళ్ల ప్రాంతంలో విద్యుత్ సరఫరా విశ్వసనీయతను మరింత పెంచేందుకు అలూర్ ఫీడర్, ధర్మసాగర్ 33 కేవీ ఫీడర్ మరియు పూడూర్ ఫీడర్‌ల మధ్య సుమారు 5 కిలోమీటర్ల మేర 33 కేవీ ఇంటర్‌లింక్ లైన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ లైన్ ద్వారా అవసరమైన సందర్భాల్లో సబ్‌స్టేషన్ల మధ్య విద్యుత్ సరఫరాను పరస్పరం మార్చుకునే అవకాశం ఉంటుందని, అంతరాయాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. చేగూర్ నుంచి షాబాద్ వరకు ఉన్న 33 కేవీ ఫీడర్‌ను సుమారు 7 కిలోమీటర్ల మేర విస్తరించి, షాబాద్ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. దీంతో బొబ్బిలిగామ, అంతారం సహా పలు సబ్‌స్టేషన్లకు మరింత విశ్వసనీయ విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుందన్నారు. విద్యుత్ నెట్‌వర్క్ ఆధునీకరణలో భాగంగా చేవెళ్ల ప్రాంతంలోని 33 కేవీ మరియు 11 కేవీ లైన్లకు డ్రోన్ సర్వే నిర్వహించి పూర్తి స్థాయి నెట్‌వర్క్ మ్యాపింగ్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ మ్యాపింగ్ ద్వారా విద్యుత్ లైన్ల స్థితిగతులు, లోపాలు, నిర్వహణ అవసరాలు, ప్రత్యామ్నాయ సరఫరా అవకాశాలు మరియు భవిష్యత్ అభివృద్ధి పనులను మరింత సమర్థవంతంగా ప్రణాళిక చేయవచ్చని తెలిపారు. గ్రామంలో విద్యుత్ శాఖ సిబ్బంది నిర్వహిస్తున్న పనులను పరిశీలించిన సీఎండీ, రైతులకు ఎటువంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు కృషి చేస్తున్న ఉద్యోగులను అభినందించారు. సిబ్బంది భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొంటూ ఓఅండ్ఎం సిబ్బందికి ఆధునిక పోల్ క్లైంబింగ్ పరికరాలను పంపిణీ చేశారు. విద్యుత్ సరఫరా నాణ్యతను మెరుగుపరచడం, నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేయడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం సిబ్బంది భద్రతను పెంపొందించడం ద్వారా వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ (ఆపరేషన్స్) డాక్టర్ ఎన్. నరసింహులు, చీఫ్ ఇంజనీర్ రంగారెడ్డి జోన్ గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

# సందడిగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



రాధాకృష్ణుల వేషధారణతో కద్మూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు


ఆమనగల్లు పాఠశాలలో


కుల్కచర్లలో..


షాబాద్ మండలం ఎలుగొండగూడ ప్రభుత్వ పాఠశాలలో..

**పూడూరు, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** పూడూరు మండలం కద్మూరు ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులు గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణులతో పాటు గొల్ల భామల వేషాధారణలతో విద్యార్థులు చేసిన నృత్యాలు ఆలరింపజేశాయి. అనంతరం విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుల ప్రదానం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉన్నత, ప్రాథమిక, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**ఆమనగల్లు :** ఆమనగల్లు పట్టణంలోని లిటిల్‌స్కాలర్స్ టెక్నోస్కూల్‌లో గురువారం గోకులాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల చిన్నారులు గోపిక చిన్నికృష్ణుల వేషధారణలో ముస్తాబై అలరించారు. వేడుకల సంధర్బంగా పండగ వాతావరణం సంతరించుకుంది. ప్రిన్సిపాల్ చెన్నయ్యగౌడ్ అధ్యక్షతన జరిగిన వేడుకలకు పాఠశాల చైర్మన్ చుక్కా అల్లాజీ గౌడ్, కరస్పాండెంట్ సావిత్రిఅల్లాజీగౌడ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేషధారణతో హాజరైన చిన్నారుల చేత పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. గోకులాష్టమి వేడుకలను తిలకించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరు కాగా అక్కడి వాతావరణం ఒక్కసారిగా సందడిగా మారింది. రాధకృష్ణుడి పాటలతోపాటు కార్యక్రమంలో ఉట్లు కొట్టడం అందరిని ఆకట్టుకుంది.

కుల్కచర్ల: గురువారం మండల కేంద్రంలోని న్యూ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో చిన్నారులు సందడి చేశారు. పాఠశాల కరస్పాండెట్ వియజ్ కుమార్ రెడ్డి, ప్రిన్స్‌పల్ అర్చన, మాజీ సర్పంచ్ సౌమ్య వెంట్‌రాంరెడ్డి పాల్గొన్నారు.

**మత సామరస్యాన్ని చాటిన ఎలుగొండగూడ పాఠశాల**


**షాబాద్ :** పండుగలు కులమతాలకు అతీతమని, భిన్నత్వంలో ఏకత్వమే భారతీయ సంస్కృతికి ప్రతీక అని చాటిచెప్పేలా షాబాద్ మండలం ఎలుగొండగూడ ప్రభుత్వ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో హిందూ, ముస్లిం విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు. ముఖ్యంగా ముస్లిం విద్యార్థులు కృష్ణుడు, గొల్ల భామల వేషాల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల కోసం ముస్లిం మహిళలు స్వయంగా చిన్ని కృష్ణుడు, గోపికల వేషాలను తయారు చేసుకుని తీసుకురావడం మత సామరస్యానికి నిదర్శనంగా నిలిచింది. విద్యార్థుల వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. ముస్లిం విద్యార్థులు కూడా శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొనడంతో గ్రామస్థులు వారిని అభినందించారు. భిన్నత్వంలో ఏకత్వం భారతదేశంలో భిన్న సంస్కృతులు, విభిన్న ఆచారాలు, కులమతాలు ఉన్నప్పటికీ అందరమూ ఒకటేననే భావనను విద్యార్థుల్లో పెంపొందించేలా పాఠశాల ఉపాధ్యాయులు కార్యక్రమాలను నిర్వహించారు. పండుగలను ఒకరి పండుగగా కాకుండా అందరి పండుగగా జరుపుకోవడం ద్వారా చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో సోదరభావం, మత సామరస్యం, ఐక్యతా భావాలను పెంపొందించవచ్చని ఉపాధ్యాయులు తెలిపారు.

**జాతీయస్థాయిలో గుర్తింపు**

ఎలుగొండగూడ ప్రభుత్వ పాఠశాల ఇప్పటికే జాతీయస్థాయిలో ఉత్తమ పాఠశాలగా గుర్తింపు పొందుతూ పలువురి మన్ననలు అందుకుంది. పాఠశాలను జాతీయస్థాయిలో ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు ప్రధానోపాధ్యాయుడు మల్లేష్ గౌడ్‌తో పాటు ఉపాధ్యాయులు నిరంతరం చొరవ చూపుతున్నారు. వారికి గ్రామస్థులు, గ్రామ పెద్దలు, అధికారులు అండగా నిలుస్తున్నారు. పాఠశాలలో మౌలిక వసతుల ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు అవసరమైన వనరుల కల్పనకు సహకరిస్తున్నారు.

# అవినీతిని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమా ?

### ఎమ్మెల్యేకు బిఆర్ఎస్ నేతల సవాల్


మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేతలు

**తాండూరు, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** తన రాజకీయ జీవితంలో ఎలాంటి అవినీతి మచ్చ లేదని, గజం భూమి కూడా అవినీతికి పాల్పడలేదని.. అవినీతికి పాల్పడినట్లు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు బిఆర్ఎస్ నేతలు స్పందించారు. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి చేసిన భూకబ్జాలను నిరూపించేందుకు బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని.. కబ్జాలను నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమా.. అంటూ బిఆర్ఎస్ నేతలు సవాల్ విసిరారు. గురువారం తాండూరు బిఆర్ఎస్ కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజుగౌడ్‌తో పాటు పలువురు పార్టీ నేతలు మీడియాతో మాట్లాడారు.. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి చేస్తున్న భూదందాలు అందరికి తెలిసిందే అని అన్నారు. ఫ్యూచర్ సిటీ, ఇబ్రహింపట్నం, వికారాబాద్ జిల్లా కేంద్రంతో పాటు మర్పల్లిలో ఎమ్మెల్యేపై భూవివాదాలు ఉన్నట్లు తెలిపారు. జేబీ ఇన్ఫాలో కూడా ఎమ్మెల్యే కుమారుడిపై వివాదాలు ఉన్నాయని ఆరోపించారు. భూముల దందాపై ఎమ్మెల్యే సాగిస్తున్న అవినీతి ఆధారాలతో సహా కళ్లకు చూపించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. నెల రోజుల క్రితం కోడంగల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి గురించి ఎకరాల్లో భూములు కొని గజాల్లో బకరాలకు అమ్ముతున్నారని చేసిన విమర్శలను గుర్తు చేశారు.



బోనంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## వేముల నర్వలో బోనాల వేడుకలు

**కేశంపేట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని వేముల నర్వ గ్రామంలో గురువారం బోనాల పండుగ వేడుకలు వైభవంగా నిర్వహించారు. గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బోనాల ఊరేగింపులో షాద్ నగర్ శాసనసభ్యుడు వీర్లపల్లి శంకర్ పాల్గొని స్వయంగా బోనం ఎత్తుకొని అమ్మవారికి సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల ఉత్సవంలో ఎమ్మెల్యే శంకర్ పోతురాజు వేషధారణతో ఆడుతూ పాడుతూ సందడి చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులతో కలిసి ఉత్సాహంగా పాల్గొంటూ పండుగ వాతావరణాన్ని మరింత ఉల్లాస భరితంగా మార్చారు. మహిళలు బోనాలతో, యువత ఉత్సాహభరిత నృత్యాలతో, డప్పు చప్పుళ్ల మధ్య సాగిన ఊరేగింపు గ్రామంలో పండుగ శోభను నింపింది. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే శంకర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.



బోనాల వేడుకల్లో డ్యాన్స్ చేస్తున్న ఎమ్మెల్యే

# కన్నుల పండుగగా అమ్మవారికి బోనాలు



ఆమనగల్లులో బోనాల ఊరేగింపులో ఆకట్టుకున్న వేషధారణలు

## బోనాలు...బోనాలు... పోచమ్మతల్లి

-భక్తిపారవశంలో మునిగిన ఆమనగల్లు



ఆమనగల్లులో బోనంతో ఊగిపోతున్న మహిళలు

**ఆమనగల్లు, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** ఆమనగల్లులో బుధవారం బోనాల పండగ సందడితో పురవీధులన్నీ కోలాహలమయ్యాయి. పోచమ్మతల్లి బోనాలతో పట్టణం భక్తి శోభతో వెలిగిపోయింది. శ్రీకృష్ణ యాదవ, పూసలి సామాజికవర్గ ప్రజలు పోచమ్మతల్లికి అత్యంత, భక్తిశ్రద్ధలమధ్య వైభవంగా బోనాలు సమర్పించారు. బోనాల ఊరేగింపుతో పట్టణంలోని అమ్మవార్లను ఆలయాలను దర్శించుకుని పోచమ్మతల్లికి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కాగా బోనాల సందర్భంగా శ్రీకృష్ణయాదవ సంఘం ఆధ్వర్యంలో పట్టణ సమీపంలోని పోచమ్మతల్లి ఆలయాన్ని పుష్పాలతో అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దారు. జాతీయ ఓబిసి కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, చైర్మన్ పత్యానాయక్, కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, ఎనముల రమేశ్, ఎర్రవోలు మహేశ్, పిండి అనూషశ్రీశైలం, ఎంగలిభాగ్యలక్ష్మీరఘు, ప్రజాప్రతినిధులు, నాయకులు తోటగిరియాదవ్ బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు. పసుపు, కుంకుమలతో అలంకరించిన బోనాలను మహిళలు తలపై ఎత్తుకుని డప్పుచప్పులతో పట్టణంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో తోట మల్లేశ్, ఆనంద్, కృష్ణయాదవ్, తోట శ్రీను, టిల్లుయాదవ్, ముక్కెరివెంకటేశ్, ముక్కెరి ప్రవీణ్, పూసలి సత్యం, పూసలి పరమేశ్, బాలయ్య, వెంకటేశ్, మోహన్ తదితరులు ఉన్నారు.

## కాకునూర్‌లో భక్తిశ్రద్ధలతో ఘనంగా బోనాలు

**కేశంపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని కాకునూర్ గ్రామంలో గురువారం పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలను అలంకరించి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సమర్పించారు. డప్పు చప్పుళ్లు, మంగళహారతులతో గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు, యువకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు



అమ్మవారికి బోనం సమర్పించేందుకు వెళ్తున్న మహిళలు

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**చేవెళ్ల, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** భక్తి, ఆనందం, సంప్రదాయాల మేళవింపుతో పల్లవి కిడ్జ్ స్కూల్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధమ్మ వేషధారణలో ముస్తాబై అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారులకు మన సంస్కృతి, సంప్రదాయాలు, భక్తి భావాలను పరిచయం చేస్తూ నిర్వహించిన ఈ వేడుకలు ఆహ్లాదకరమైన వాతావరణంలో, ఎంతో వైభవంగా సాగాయి. ఈ వేడుకల్లో స్కూల్ డైరెక్టర్స్ శ్రీకాంత్ , క్రాంతి , ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



ఉట్లు కొడుతున్న చిన్నారులు

## నితీష్‌రెడ్డి మృతి చేవెళ్ల బిజెపికి తీరని లోటు

**చేవెళ్ల, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** బిజెపి సీనియర్ నాయకుడు నితిష్‌రెడ్డి మృతి చేవెళ్ల బిజెపికి తీరని లోటని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం అన్నారు. భారతీయ జనతా పార్టీ యువ నాయకుడు గూడుపల్లి నితీష్‌రెడ్డి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో నితీష్‌రెడ్డిచిత్రపటానికి పూలమాలలు వెసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం మాట్లాడుతూ ఈ సందర్భంగా నితీష్‌రెడ్డిని కోల్పోవడం ఎంతో బాధాకరమన్నారు. ఆయన మరణం భారతీయ జనతా పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. పార్టీ కోసం నితీష్‌రెడ్డి చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నితీష్‌రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్‌రెడ్డి, శ్రీశైలం, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డా. మల్గారి వైభవ్‌రెడ్డి, మహేందర్ పాల్గొన్నారు.

## మట్టి పరీక్షలునానో ఎరువుల వినియోగంపై రైతులకు శిక్షణ

**కీసర, సెప్టెంబరు3, ప్రభాతవార్త:** యాద్గార్‌పల్లి రైతు వేదికలో ఏటిఎంఏ ఆధ్వర్యంలో రైతులకు మట్టి పరీక్షలు, నేలఆరోగ్యం, నేల సారవంతం, సమగ్ర ఎరువుల యాజమాన్యం మరియు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్ మాట్లాడుతూ రైతులు విధిగా తమ భూములలో మట్టి పరీక్షలు నిర్వహించి, నేలలో ఉన్న ఉన్న పోషక లోపాలను గుర్తించి వాటి సవరణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. భారతీయ వరి పరిశోధన సంస్థ మృతికా విభాగం శాస్త్రవేత్త బ్రజేంద్ర రూపొందించిన మినీ సాయిల్ టెస్ట్ కిట్‌ను ఉపయోగించి మట్టి పరీ క్షలు నిర్వహించే విధానంపై రైతులకు శిక్షణ అందించారు. మట్టిలో ప్రధాన పోషకాలైన నత్రజని, భాస్వరం, పోటాష్‌తో పాటు ఉదజని సూచిక (పిహెచ్) స్థాయిని పరీక్షించే విధానాన్ని రైతులకు వివరించారు. ఐఎఫ్‌ఎఫ్ ప్రతినిధి మల్సూర్ రైతులకు నానో యూరియా, నానో డిఏపి వినియోగం వాటి ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. పంట దశకు అనుగుణంగా సిఫారసు చేసిన విధానంలో నానో ఎరువులను వినియోగించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాధవీలత, వ్యవ సాయ విస్తరణ అధికారులు లిఖిత, మనోజ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



యాద్గార్‌పల్లి రైతు వేదికలో రైతులకు శిక్షణ ఇస్తున్న వ్యవసాయాధికారి మాధవిలత

## అశ్విని మృతి తీవ్రంగా కలచివేసింది



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**షాద్‌నగర్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** షాద్‌నగర్ నియోజకవర్గంలోని కమ్మదనం ప్రభుత్వ గురుకుల పాఠశాలలో గిరిజన విద్యార్థిని మూడవత్ అశ్విని మృతి చెందడం బాధాకరమని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత వై. అంజయ్య యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ ఈరోజు కమ్మదనం ప్రభుత్వ గురుకుల పాఠశాలను సందర్శించారు. పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థిని మృతి పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే విద్యార్థిని ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరమని, అశ్విని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేకశ్రద్ధ చూపిస్తూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. అశ్విని మృతికి దారితీసిన కారణాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని అంజయ్య యాదవ్ కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల భద్రత, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మన్నె కవిత నారాయణ, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సర్పంచ్ లత కిరణ్, మాజీ సర్పంచ్ నరసింహా, నాయకులు రాజు, రాఘవేందర్ రెడ్డి, గుడిసె బాలరాజు, అంజి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానేంద్రియానం నయనం ప్రధానం

నందిగామలో ఉచిత కంటి వైద్య శిబిరం

**నందిగామ, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** నందిగామ మండల కేంద్రంలో గురువారం హైదరాబాద్ ఐ ఫైన్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ కొమ్ము కృష్ణ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి శుక్లాల లోపం ఉన్న వారు తమ కళ్ళను వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు, లోపాలున్న వారికి ఆపరేషన్ అనంతరం ఉచితంగా కంటి అద్దాలు , మందులు పంపిణీ చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్, వార్డ్ సభ్యులు అగ్గిప్రసాద్, అగ్గి మమత సూరి, చించేటి లత శివకుమార్, తడకల జంగయ్య, కృష్ణ, నరేందర్ రెడ్డి, బండ్రపు సుగుణమ్మ తదితరులున్నారు.



# గణేశ్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలి



సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ బాలస్వామి

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించాలని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.బాలస్వామి అన్నారు. ఘట్‌కేసర్ ఎదులాబాద్ రోడ్డులోని ఎస్ఎం ఫంక్షన్‌హాలులో గురువారం ఘట్‌కేసర్ పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ మండపాల నిర్వహకులతో గురువారం సాయంత్రం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులు, సిబ్బంది హాజరై తమ శాఖలకు సంబంధించిన ఏర్పాట్లు, బాధ్యతలపై నిర్వాహకులకు సిఐ బాలస్వామి స్పష్టమైన సూచనలు చేశారు. గణేష్ నిర్వాహకులు తప్పనిసరిగా సంబంధిత శాఖల నుంచి అవసరమైన అనుమతులు పొందాలని, మండపాల వద్ద సిసి కెమెరాలు, అగ్నిమాపక భద్రత, తగినంత వెలుతురు, జన నియంత్రణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆయన తెలిపారు. మండపాల వద్ద ఎలాంటి అక్రమ విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేయకుండా, విద్యుత్‌శాఖ సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది వినాయక మండపాలు, ఊరేగింపు మార్గాలు, నిమజ్జన మార్గాల్లో విద్యుత్ వైర్లు, స్తంభాలు తదితర అంశాలను పరిశీలించి అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. మున్సిపల్‌శాఖ అధికారులు, సిబ్బంది రోడ్ల పరిశుభ్రత, పారిశుద్ధం, తాగునీరు, వీధి దీపాలు, నిమజ్జన ప్రాంతాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పోలీస్‌శాఖ శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, ఊరేగింపు మార్గాలు, నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి అవసరమైన భద్రతా చర్యలు చేపడుతుందని తెలిపారు. గణేష్ విగ్రహాల ఊరేగింపు సమయంలో డీజే/లౌడ్‌స్పీకర్ల వినియోగం, సమయ పరిమితులు, ఇతర నిబంధనలను నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాలని ఆయన స్పష్టంచేశారు. ఊరేగింపు మార్గంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా నిర్వహకులు పోలీసులకు సహకరించాలని, తమ మండపాల వద్ద వాలంటీర్లను ఏర్పాటు చేసి జనసందోహాన్ని నియంత్రించాలని పేర్కొన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితి, సమస్య తలెత్తిన వెంటనే పోలీసులు, మున్సిపల్, విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. గణేష్‌ఉత్సవాల సందర్భంగా మత సామరస్యం, శాంతిభద్రతలు, ప్రజాభద్రతకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడవద్దని నిర్వహకులకు సూచించారు. గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్, మున్సిపల్, విద్యుత్‌శాఖలు, గణేష్ నిర్వహకులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఈసందర్భంగా నిర్ణయించారు. ఈసమావేశంలో ఎస్ఐలు ఎ.శేఖర్, రాఘవేంద్ర, విద్యుత్‌శాఖ ఏఈఈ పవన్‌చంద్, మున్సిపల్ ఎఎంసీ శ్రీనివాస్, ఏఈఈ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### గణేష్ మండపాల నిర్వహకులు నిబంధనలు పాటించాలి

**జవహర్‌నగర్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** గణేష్‌ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు మండపాల నిర్వహకులు పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పక పాటించాలని జవహర్‌నగర్ పోలిసులు సూచించారు. గురువారం జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో గణేష్ నిర్వాహకుల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పోలీస్‌స్టేషన్‌పరిధిలోని వివిధ గణేష్ మండపాల నిర్వహకులు హాజరయ్యారు. గణేష్ విగ్రహ ప్రతిష్ఠకు ముందుగా పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని, మండపాల నిర్మాణంలో భద్రతా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**చేవెళ్ల, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలో 15,16 వార్డులో రూ.54 లక్షలతో సిసి రోడ్డు పనులను చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని 15, 16 వార్డులో అభివృద్ధి పనులకు చేవెళ్ల 16వ వార్డు కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యల ప్రత్యేక చొరవతో, నగర అభివృద్ధి నిధుల నుంచి రూ.54 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డుపనులకు ప్రారంభించామన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు, వార్డులో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యాదగిరి, కౌన్సిలర్లు సోలిపురం రుచిత బలవంత రెడ్డి, మంగలి కళ్యాణి యాదగిరి, పైండ్ల మధుసూదన్ రెడ్డి, బక్క రెడ్డి రవీందర్ రెడ్డి, ఫరీన్ ఖదీర్ పాషా, చాన్ పాషా మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



చేవెళ్ల మున్సిపల్ పరిధిలో 15,16 వార్డులో వేస్తున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల పరిష్కారం

రూ. 13,400 జరిమానా, ఐదు మందికి జైలు శిక్ష

**మేడ్చల్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు చేసిన 9 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను గురువారం మేడ్చల్‌లోని 7వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు విచారణ జరిపించి జరిమానా, జైలు శిక్ష విధించింది. న్యాయస్థానం విచారణ అనంతరం 9 మంది నిందితులకు రూ. 13,400 జరిమానా, అందులో 5 మందికి జైలు శిక్ష ఖరారు చేస్తూ తీర్పు వెలువరించిందని ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు. వాహనదారులందరూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, మద్యం తాగి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన తీవ్ర పరిణామాలు ఉంటాయని, భారీ జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు.

# ఈదులపల్లిలో సమసిన విగ్రహ వివాదం

ఈదమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట కోసం 40 గజాల స్థలం కేటాయింపు

**నందిగామ, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** నందిగామ మండలం ఈదుల పల్లి గ్రామంలో ఈదమ్మ తల్లి విగ్రహాన్ని అదే గ్రామానికి చెందిన రైతు అప్సర్ ఖాన్ జెసిబితో ఈదమ్మ తల్లి రాతి విగ్రహాన్ని ధ్వంసం చేశారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో గ్రామంలో ఉధృత పరిస్థితి నెలకొంది. మైనార్టీ రైతు కావాలనే జెసిబి తో ధ్వంసం చేశారని ఓ వర్గం వాగ్వివాదానికి దిగడంతో ఘర్షణకు తావిచ్చింది. పరిస్థితి తెలుసుకున్న ఎస్సై దేవరాజ్ సిబ్బందితో వచ్చి ఇరువర్గాలను శాంతింప చేసి విగ్రహ స్థలంలోనే రాతి విగ్రహానికి పూజలు జరిపించారు. ఈ పూజల్లో అప్సర్ కాన్ సైతం ఇదమ్మ తల్లికి కొబ్బరికాయ కొట్టి పూజలో పాల్గొన్నారు. అప్సర్ ఖాన్ తన పొలంలో ఫ్రీ కాస్ట్ వేసుకోవడం కోసం జెసిబితో చదును చేస్తుండగా విగ్రహం బయటపడింది. విగ్రహం ఉన్నదన్న విషయం తనకు తెలియదని అవసరమైతే గుడి కట్టిస్తానని అప్సర్ ఖాన్ మాటిచ్చారు. గ్రామస్తులకు ఇచ్చిన మాట ప్రకారం గుడి కోసం తన సొంత భూమిలో 44 గజాల స్థలాన్ని అంగీకరిస్తూ కాగితం రాసిచ్చారు. ఈ సంఘటన విషయంలో కొందరు రాజకీయ లబ్ధికోసం అన్నదమ్ములా ఉన్న హిందూ ముస్లింల మధ్య చిచ్చు పెట్టడానికి ప్రయత్నించగా పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చర్యలు తీసుకున్నారు.



వివాదాస్పదంగా మారిన ఈదమ్మ తల్లి రాతి విగ్రహానికి పూజలు చేసిన గ్రామస్తులు.

## మహిళా రైతు కూలీలతో వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డా.మెతుకు ఆనంద్ "మాటా ముచ్చట"

**మోమిన్‌పేట్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** గురువారం మోమిన్‌పేట్ మండల పరిధిలోని కేసారం గ్రామంలోని ఓ రైతు పొలంలో పని చేస్తున్న కూలీలతో కలిసి ఆప్యాయతగా పలుకరించి మాట్లాడుతు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతే రాజు అన్న విషయం దృష్టిలో పెట్టుకుని కేసీఆర్ హయాంలో రైతులకొరకు నిరంతరం ఆలోచించేవారని ఆనంద్ అన్నారు. భీఆర్ఎస్ ఓడిపోవాలనే దురుద్దేశంతోనే రైతులను నమ్మించి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి రైతులకు తీరని అన్యాయం చేశాడని ఆనంద్ తెలిపారు.





ఆలయానికి బాక్సులు అందజేసిన దృశ్యం

## భక్తితో సేవ.. సొంత నిధులతో ఆలయానికి సామగ్రి

**కొత్తూరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని యువ నాయకుడు ఎర్రవెల్లి శివకుమార్ చారి ఆకాంక్షించారు. భక్తి భావంతో ఆలయానికి తనవంతు సహకారం అందిస్తూ గురువారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని శివ మారుతి హనుమాన్ దేవాలయానికి తన సొంత నిధులతో ఔజా కంపెనీ బాక్సులను అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ చారి మాట్లాడుతూ.. ఆంజనేయ స్వామి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. దేవాలయాల అభివృద్ధికి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. ఆలయానికి అవసరమైన సామగ్రిని అందజేసిన యువ నాయకుడు శివకుమార్ చారి సేవాభావాన్ని ఆలయ అర్చకుడు నాగరాజ్ శర్మ అభినందించారు. ఆంజనేయ స్వామి ఆశీస్సులు శివకుమార్ చారి కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

## గాడిబాయి శివాలయ పునఃనిర్మాణ పనులు ప్రారంభం


**కొడంగల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** కొడంగల్ పట్టణంలోని పురాతన శివాలయం గాడిబాయి శివాలయం పునఃనిర్మాణానికి ప్రభుత్వం సుమారు రూ.2కోట్లపైగా నిధులు కేటాయించడంతో ఆలయ పునఃనిర్మాణ పనులు ప్రారంభించారు. గురువారం మున్సిపల్ చైర్మేన్ నందారం ప్రశాంత్, మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, మున్సిపల్ కౌన్సిలర్ వాణీశ్రీమధుసుదన్‌యాదవ్, మాజీ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్ తదితరులు ఆలయ పురోహితుడు కిట్టుస్వామి ఆధ్వర్యంలో పునఃనిర్మాణ పనులను ప్రారంభించారు. ప్రత్యేక పూజల అనంతరం మున్సిపల్ చైర్మేన్‌మాట్లాడుతూ పురాతన శివాలయంగా పేరొందిన గాడిబాయి శివాలయ పునఃనిర్మాణంతో ఆలయంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకోనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్‌లు రాజశేఖర్, నాయకులు శాంతకుమార్, మంగళి శక్త్రర్, చిన్న, రవీంద్రచారీ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి - సేవా భావమే సమాజానికి మార్గదర్శనం

**పెద్దేముల్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** భక్తి - సేవాభావమే సమాజానికి మార్గదర్శనమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు ధారాసింగ్, తారాబాయి అధ్వర్యంలో గురువారం పెద్దేముల్ తాండాలో నిర్వహించిన శ్రీఆంజనేయస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ ఆంజనేయస్వామి భక్తి, ధైర్యం, సేవా భావం, నిబద్ధతకు ప్రతీక అని, స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా ప్రజల్లో నైతిక విలువలు, సేవాభావాన్ని పెంపొందించే పవిత్ర ప్రదేశాలని అన్నారు. కుల, మత, రాజకీయ భేదాలకు అతీతంగా గ్రామ ప్రజలు కలిసి అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. గ్రామ ఐక్యతే అభివృద్ధికి అసలైన బలమని, ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు మునిసిపల్ చైర్ పర్సన్ నీరజా బాల్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటీ, జేఈఈ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే ప్రధాన లక్ష్యమని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి కంభంపాటి శారద అన్నారు. ఎంఎంసి ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్‌లోని ఉప్పల్ గురుకుల పాఠశాల, కళాశాలలను గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఐఐటీ శిక్షణ పొందుతున్న విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి తరగతి గదులను సందర్శించి వారి విద్యాభ్యాసం, శిక్షణ, భోజనం, వసతి సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుతున్న ఆరోగ్య సౌకర్యాలను కూడా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం డైనింగ్ హాల్, వంటగది, స్టోర్ రూమ్, విద్యార్థుల డార్మిటరీలను సందర్శించి పరిశీలించారు. భోజన నాణ్యత, ఆహార పదార్థాల నిల్వ, పరిశుభ్రత, విద్యార్థులకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు ఐఐటీ, జేఈఈ వంటి ప్రతిష్టాత్మక ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా మరింత కృషి చేయాలని ఆమె సూచించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ ఫ్రాన్సిస్‌రెడ్డి, మహబూబ్‌భాష, విద్యాసంస్థలోని విద్యా, వసతి, భోజనం, ఆరోగ్య సౌకర్యాలకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. ఈసందర్భంగా కార్యదర్శి శారదను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.



గురుకుల కార్యదర్శి శారదను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్, సిబ్బంది

## ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలతో వినూత్న పరిష్కారాలు

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో నూతన ఆవిష్కరణలు చేయాలని కేపీఆర్ఐటీ సీఈఓ డాక్టర్ సిడి.నాయుడు అన్నారు. ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ ఘణాపూర్‌లోని కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2026" ఇంటర్నల్ హ్యాకథాన్ ప్రారంభించారు. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ, ఎఐసిటిఈ ఇన్నోవేషన్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్మార్ట్ ఇండియా హ్యాకథాన్‌లో భాగంగా ఈఇంటర్నల్ హ్యాకథాన్‌ను కేపీఆర్ఐటీలో నిర్వహిస్తున్నారు. 'ఇన్నోవేట్, ఇన్స్‌పైర్, ఇంపాక్ట్' స్ఫూర్తితో నిర్వహిస్తున్న ఈ24 గంటల హ్యాకథాన్ గురువారం ఉదయం 9:30 గంటలకు బి-బ్లాక్ ఆడిటోరియంలో ప్రారంభమైంది. విద్యార్థుల్లో సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యం, సమస్య పరిష్కార సామర్థ్యం, ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహించడం ఈకార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వహకులు తెలిపారు.

## నాగారం సెరినిటి పాఠశాల వద్ద యూటర్న్ ఓపెన్ చేయండి



యూటర్న్‌ని ఓపెన్ చేయాలని ట్రాఫిక్ డిసిపికి వినతి పత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కీసర, సెప్టెంబరు3, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని నాగారం సెరినిటి పాఠశాల వద్ద మూసివేసిన యూటర్న్‌ని తిరిగి ఓపెన్ చేయాలని మల్కాజిగిరి ట్రాఫిక్ డిసిపి రాహుల్ రెడ్డిని నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి,యువజన నాయకులు కౌకుట్ల జీవన్‌రెడ్డిలు గురువారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ విషయమై డిసిపి సానుకూలంగా స్పందిస్తూ సైట్‌ని స్వయంగా పరిశీలించి పరిస్థితులను పరిశీలించిన తరువాత యూటర్న్ ఓపెన్ చేయడానికి అవసర మైన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ యూటర్న్ మూసివేయడం వలన ప్రజలు, విద్యార్థులు,వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టు కుని త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగారం సెరినిటి పాఠశాల కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి,నాయకులు ఘణపురం కొండల్‌రెడ్డి,గూడూరు క్రిష్ణ గౌడ్,నాయకులు సుబ్బారావు,పంగ సంతోష్,బుల్లబోయిన ప్రవీణ్ యాదవ్,మామిళ్ల శేఖర్ యాదవ్,షేక్ గౌస్,రవి,మహమ్మద్ తాలీం,సత్యంగౌడ్,మనోహర్ చల్లా,సింహపురి కాలనీ అధ్యక్షులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చౌదరిగూడలో డ్రైనేజి పారిశుద్ధ్యం సమస్యలను పరిష్కరిస్తాం



చౌదరిగూడలో పర్యటించి డ్రైనేజీ, పారిశుద్ధ్యం పరిశీలిస్తున్న డిప్యూటీ కమిషనర్ వాణి.

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** చౌదరిగూడ వృద్ధాశ్రమం సమిపంలోని హిందూ శ్మశాన వాటిక వద్ద నెలకొన్న డ్రైనేజీ సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణి అన్నారు. పోచారం డివిజన్ చౌదరిగూడ గ్రామ పంచాయతీలోని హిందూ శ్మశాన వాటిక వద్ద మురుగునీరు కుంటగా మారి తీవ్ర దుర్వాసన వెదజల్లు తుండటంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు డివిజన్ అధ్యక్షుడు రాజేశ్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో రాజేశ్ డిప్యూటీ కమిషనర్‌ను గురువారం పిలిపించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరారు. డిప్యూటీ కమిషనర్ వాణి ఓల్డ్‌ఏజ్ హోమ్ సమిపంలోని హిందూ శ్మశాన వాటిక వద్ద మురుగునీరు ఒకేచోట చేరి మురుగుకుంటగా మారిన డ్రైనేజీని పరిశీలించారు. అస్థ వ్యస్థంగా మారిన డ్రైనేజీవల్ల పరిసరా ప్రాంతాల నివాసులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నామని స్థానికులు డిప్యూటీ కమిషనర్ దృష్టికి తెచ్చారు. మురుగునీటి కుంటతో దోమల బెడద పెరుగడంతోపాటు ఓల్డ్‌ఏజ్ హోమ్‌లోని వృద్ధులు అనారోగ్య సమస్య లతో తీవ్రఇబ్బందులు పడుతు న్నట్లు తెలిపారు.

మురుగునీరు ఒకేచోట చేర కుండా చేసి డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించి సమస్యను పరిష్కరిస్తామని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచారం డివిజన్ అధ్యక్షుడు కర్రె రాజేశ్‌తో పాటు వర్కింగ్ ప్రెసిడెంటు భోజిరెడ్డి, డివిజన్ కార్యదర్శి పసులాది నర్సింగ్ ముదిరాజ్, బి. నగేశ్ గౌడ్, ఎం. సుధాకర్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కె. వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ....

**మొయినాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీశ్ అన్నారు. గురువారం మొయినాబాద్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి హిమాయత్ నగర్ వరకు నిర్వహించిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొలిగిద్ద సత్యనారాయణ, మున్సిపాలిటీ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీశ్ ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ పేదల ప్రజల పార్టీ అని, కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ రాష్ట్ర ప్రజల ఆశీస్సులు పొందుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదలకు దగ్గరవుతున్నారని ఓర్వలేక బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లడం ప్రారంభించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న.. సంక్షేమ పథకాలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి పేద ఇంటికి రెండు యూనిట్ల ఉచిత విద్యుత్ గాని, రేషన్ కార్డులు, 500 కి గ్యాస్ సిలిండర్, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, ఎనిమిది లక్షల నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాడి వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి అనంత రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సాధారణ సమావేశం

**చేవెళ్ల, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** చేవెళ్ల పురపాలక సంఘ కార్యాలయంలో పురపాలక సంఘ చైర్‌పర్సన్ దేవర సమత వెంకటరెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో సమస్యలు, అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా చర్చించటం జరిగినది. వార్డు సభ్యులు తమ వార్డు పరిధిలో డ్రైనేజీ మరియు విద్యుత్ సమస్యలను, మంచి నీటి సమస్యను పరిష్కరించేందుకు అదనంగా బోర్ వెల్స్ వేయాలని సమావేశం దృష్టికి తెచ్చారు. నాగరాభివృద్ధి పథకం" కింద రూ.15 కోట్లతో చేపట్టిన పనులు ఇంకా ప్రారంభం కాకపోవడంపై సభ దృష్టికి తెచ్చారు. ఇట్టి పనులు టెండర్ ప్రక్రియలో వున్నాయని త్వరలో పనులు ప్రారంభం అవుతాయని సంబందిత ఏఈ సమావేశం దృష్టికి తెసుకొచ్చారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు దూత మల్లేష్, డప్పు సువర్ణ చందు , కరికే మీనాక్షి సత్యం, బక్కారెడ్డి మాధవి యాదిరెడ్డి. దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి, సోలిపురం సుచిత బల్వంత్ రెడ్డి,శ్రీమతి కుర్వ మంగమ్మ మల్లేష్ . తాళ్లపల్లి నర్సింలు, పెద్దోళ్ల దయాకర్, పైండ్ల మధుసూదన్, మద్దెల శ్రీనివాస్ బండారి శైలజ ఆగిరెడ్డి. మూడవత్ క్రిష్ణా నాయక్, కల్యాణి యాదగిరి. తదితరులు పాల్గొన్నారు.

## 10ఏండ్లలో అమలు చేయని హామీలు 1000 రోజుల్లో చేశాం



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**కుల్కచర్ల, సెప్టెంబరు3, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో అమలు చేయకుండా మిగిలిపోయిన అనేక హామీలను కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వెయ్యి రోజు ల్లోనే అమలు చేస్తూ ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తోందని పిఏసిఎస్ చైర్మన్ భీంరెడ్డి, ఏఎంసిచైర్మన్ ఆంజనేయులు,మండల అధ్యక్షులు గోపాల్ నాయక్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తూ మందుకు సాగు తోందన్నారు. రైతులు,మహిళలు, యువత ,పేదలు, విద్యార్థులు ఉద్యోగులు తదితర వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మాజి అధ్యక్షులు వెంకటయ్య గౌడ్,పిరంపల్లి సర్పంచ్ గడ్డం వెంకటయ్య, రాంపూర్ సంర్పంచ్ తిరుతయ్య, ఇప్పపల్లి సర్పంచ్ మేల్లేష్, మాజి ఎంపిటిసి ఆనందరం,వార్డు సభ్యులు వెంకటేష్, సినియర్ నాయకులు వెంకటయ్య గౌడ్,సోషల్‌మీడియా కన్వీనర్ కొమ్ము శ్రీనివాస్, శంకర్ నాయక్,కృష్ణయ్య, హరినథ్‌రెడ్డి,రాములు తదితరులు పాల్గొన్నారు.

## నోటీసులు వచ్చిన ఓటర్లు స్పందించాలి



ఓటర్లకు నోటీసులు అందజేస్తున్న ఉప తహసిల్దారు భాస్కర్

**జిల్లేడు చౌదరిగూడెం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** సర్ ప్రక్రియ లో వివిధ కారణాలతో నోటీసులు వచ్చిన ఓటర్లు స్పందించాలని జిల్లెడు చౌదరిగూడ ఉప తహశీల్దార్ భాస్కర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని చింతకుంట తండా గ్రామంలో సర్పంచి దేవి రామ్ చరణ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ 2002 ఓటర్ జాబితాకు సరిపోను వివరాలు ఇవ్వక పోతే ఓటు కోల్పోయే ప్రమాదం ఉందని ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు, బోనఫైడ్ లేదా ఎస్ఎస్సి వివరాలు, బ్యాంక్ అకౌంట్ జిరాక్సు పాస్పోర్ట్ తదితర వాటిని సమర్పించి నోటీసులకు జవాబు ఇవ్వాలన్నారు. వేగవంతంగా కొనసాగుతున్న ఈ ప్రక్రియకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఎంఈఓ కిరణ్ కుమార్ రెడ్డి, బి ఎల్ ఓ నవీన్ కుమార్, అంగన్వాడీ టీచర్ వసంత, సోనా పుష్ప, వార్డ్ సభ్యులు దేవి బాయ్ గ్రామస్తులు నిలియ, పాండు, నూమ్యా, హరియా తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్ల పాలనలో ప్రజలు పరేషాన్



లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**జిల్లేడు చౌదరిగూడెం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** అదేళ్ల అధికారంలో ఉండి పాలించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రజలను ఎంతోగానో పరేషాన్ చేశారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం జిల్లేడు చౌదరిగూడెం మండల కేంద్రంలోని రైతు వేదికలో తహసిల్దార్ జగదీశ్వర్ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పాటుపడుతుందని చెప్పడంలో సందేహం లేదన్నారు. గత బి.ఆర్.ఎస్ నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డులు అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్ప ఆలోచన చేసి రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం అందించి పేదల కడుపు నింపుతున్నారని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు 9వేల స్మార్ట్ రేషన్‌కార్డులు అందజేసినట్లు ఆయన పెర్కొన్నారు. అదేవిధంగా మండలంలో ఇప్పటి వరకే మండల పరిషత్ భవనం పూర్తి కావస్తుందని త్వరలో ఆసుపత్రి నిర్మాణం చేపడుతామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను పేదలందరు సద్వినియోగం చేసుకొని కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని తెలిపారు. జిల్లేడు చౌదరిగుడ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో వాటర్ ఫిల్టర్ ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. విద్యార్థులు స్వచ్ఛమైన తాగునీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని సంఘ అధ్యక్షులు బండి లక్ష్మీ మ్మనారాయణ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరును కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి రేషన్ డీలర్ల సమస్యలను తీసుకెళ్తానని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, కొందుర్గు మాజీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జితేందర్ రెడ్డి, జిల్లేడు చౌదరి గూడెం మాజీ అధ్యక్షుడు చలివేంద్రం పల్లి రాజు, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు రజిత, స్థానిక సర్పంచ్ శ్వేతా చంద్రబాబు గౌడ్, సర్పంచులు బోయ రామచంద్రయ్య, నిల నీలయ్య, చందు నాయక్, నాయకులు ఆంజనేయులు, వెంకట నరసింహారెడ్డి, గోపాల్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రాపోలు బాలరాజు, వడ్డె వెంకట్‌రాములు, మల్లేష్,యాదయ్య, శశిధర్, సలీం, సత్యం,లింగం గౌడ్, దోమ శ్రీను, దామోదర్, అశోక్, మోహన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## 22ఎ జిఒను వెంటనే రద్దు చేయాలి

**శామీర్‌పేట, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన 22ఏ జిఒను వెంటనే రద్దు చేయాలని, 22ఏను తీసుకవచ్చి ప్రజల భూములకు సంకెళ్లు వేశారని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనకు వ్యతిరేకంగా, 22ఏను వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ నాయకుల నిరసన, దర్నా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముందుగా శామీర్‌పేట మండల కార్యాలయం వద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే మల్లారెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వం వెంటనే 22ఏను రద్దు చేయాలని ఎమ్మెల్యే మల్లారెడ్డి డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్ రెడ్డి, మూడుచింతపల్లి మున్సిపల్ చైర్మన్ జాము రవి, పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**మోమిన్‌పేట్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఆసరాగా నిలుస్తుందని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నె శంకర్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం మోమిన్‌పేటన మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో (సీఎం రిలీఫ్ ఫండ్) ముఖ్యమంత్రి సహాయనిధికింద 20లక్షల 21 వేల 6 వందల రూపాయలు చెక్కులను 36, మంది లబ్ధిదారులకు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యధర్శి వారాల సిరాజుద్దీన్, ఆయా గ్రామాల సర్పంచులు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, సంగమేశ్వర్, వెంకటయ్య మహమ్మద్ అప్సర్, ఆయా గ్రామాల లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనపై నిరసిస్తూ బిఆర్ఎస్ ర్యాలీ

**కోట్‌పల్లి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త;** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం 1000, రోజుల పాలనకు నిరసిస్తూ చేపట్టిన బిఆర్ఎస్ సమంభేరి గురువారం నాడు వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండల కేంద్రంలో వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు అనంద్, అధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో కోట్‌పల్లి మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుందరి అనిల్, సహకార సంఘం అధ్యక్షులు రాంచెంద్రరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షులు సావిత్రి దశరథ్‌గౌడ్,ఏసు, తదితరులు పాల్గొన్నారు,

## హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

**కుల్కచర్ల, సెప్టెంబరు 3 ప్రభాతవార్త;** పరిగి మాజి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మండిపడ్డారు. అవినీతి ,స్కామ్‌లతో రాష్ట్రాన్ని దగా చేస్తోందని ఆయన విమర్శించారు. ప్రధానచౌరస్తాలో నిర్వహించిన ధర్నాలో పరిగి మాజి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ. వ్యవసాయ రంగాన్ని కాంగ్రెస్ తీవ్రంగా దెబ్బ తీసిందని,ఉచిత విద్యుత్ సరిగా అందక రుణమాఫీ పూర్తికాక,రైతు భరోసా ,రైతు బీమా,యూరియా కొరతతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారని అవేధన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన బాకి కార్డులను పట్టుకుని ప్రతి మండలంలో గ్రామ గ్రామన పర్యటిస్తామని ఆయన తెలపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## జక్కేపల్లిలో ఇంటింటికీ కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ

**యాలాల సెప్టెంబరు 3,ప్రభాతవార్త :** గురువారంపార్టీ అధిష్టానం పిలుపు మేరకు రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై సమర భేరీ కార్యక్రమం చేపట్టారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలనలో తెలంగాణ ప్రజలకు ఒరిగిందేమీ లేదని యాలాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. వమహిళలు, రైతులు, యువకులు, కార్మికులు, విద్యార్థులు కాంగ్రెస్ నాయకులను ఆరు గ్యారంటీలపై నిలదీసి ప్రశ్నించాలని రవీందర్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజి జడ్పిటిసి సభ్యులు సిద్రాల శ్రీనివాస్,నాయకులు గణేష్, మహిళలు ,గ్రామస్తులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం

**యాచారం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** గురువారం యాచారం మండలం కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈబిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులకు సకాలంలో రైతుబంధు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, వంటి సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు సకాలంలో అందజేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీది అన్నారు. రైతుబంధును ఎన్నికల కోసమే ఉపయోగించుకుంటున్నారని రైతులను నిండా ముంచుతున్నారని వారికి మద్దతు ధర చెల్లించడంలో సబ్సిడీలపై ఎరువులు అందించడంలో నిరక్ష్యం వహించి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, వార్డు సభ్యులు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

**కీసర, సెప్టెంబరు3, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజలను మోసం చేశారని మేడ్చల్ నియోజక వర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు తీసుకెళ్లి ధనిక రాష్ట్రంగా తీర్చిదిద్దితే, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బెస్త వెంకటేష్,మాజీ చైర్ పర్సన్ వసుపతి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ అండ

**చేవెళ్ల, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తిగా విఫలమైందని, ప్రజలకు అండగా బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు గ్రామంలో రైతుల ముఖాముఖి సదస్సు లో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 33 నెలలు, దాదాపు 1000 రోజులు గడుస్తున్నా అన్నదాతలకు చేసింది ఏమీ లేదని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో పండుగలా సాగిన వ్యవ సాయాన్ని, నేడు కాంగ్రెస్ సర్కార్ తీవ్ర సంక్షోభంలోకి నెట్టిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు వంగ శ్రీధర్ రెడ్డి, చాకలి గూడెం పాండు, రఘు, డీఎం చందు తదితరులు పాల్గొన్నారు.

## ఇది రైతులను మోసం చేసిన ప్రభుత్వం!



**కొందుర్గు సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :** గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ లేనిపోని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక రైతులను మోసం చేసిందని, ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వం అని బి.ఆర్.ఎస్ షాద్నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఎలగనమోని అంజయ్య యాదవ్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పరిపాలనలో వ్యవసాయ రంగాన్ని పూర్తిగా సంక్షేమంలో నెట్టిందని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని అన్నారు. అన్ని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ పథకాన్ని బోగస్ గా మార్చిందని, గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమైందని అన్నారు. మద్దతు ధర కోసం రైతులు ఎదురు చూస్తుంటే పంటల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు విషయంలో సరైన సమయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, ఎలుగన్మోని రవీందర్ యాదవ్, పలు మండలాల పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఎలిగంటి శ్రీధర్ రెడ్డి,పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హామీలను విస్మరించిన కాంగ్రెస్ సర్కార్

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందాయని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి గత వెయ్యిరోజుల్లో మోసపూరిత పరిపాలన సాగిస్తుందని మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్‌లో గురువారం బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యిరోజుల పరిపాలనా వైఫల్యాలపై పాత గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గడ్డిఅన్నారం మార్కెట్ మాజీ డైరక్టర్ కొండల్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లారెడ్డితో పాటు ఉమ్మడి ఘట్‌కేసర్ మండల పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కేసీఆర్ సీఎంగా ఉండి రాష్ట్రాన్ని సాగునీటి పారుదలతో అన్నపూర్ణగా చేశారని, రైతుల కోసం రైతుబంధు, రైతుభీమా అమలు చేశారని తెలిపారు. దేశంలోనే ధనిక రాష్ట్రంగా తెలంగాణ పురోగతి సాధించిందని, 24 గంటల పాటు వ్యవసాయానికి ఉచిత విద్యుత్, కేసీఆర్ కిట్, ఫించన్లు రూ.2,000లకు పెంచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం, మహిళలకు నెలకు రూ.2,500లు, పించన్లు రూ.4,000లకు పెంపు, నిరుద్యోగ భృతి హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కారు విఫలమైందని దుయ్యబట్టారు. ప్రజా వ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. 22ఏ కింద భూములను పీఓబీలో పెట్టి మంత్రులు భూదాహానికి తెరలేపారని ఆయన విమర్శించారు. అంతకుముందు మాట్లాడిన బీఆర్ఎస్ నాయకులు ఘట్‌కేసర్ సొసైటీలో ఋణాలు పొందిన 1,159 మంది రైతులకు ఇప్పటి వరకకు ఋణమాఫీ చేయకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు.

అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు 6 గ్యారంటీల బాకీ కార్డులను ప్రదర్శించి ప్రజలకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఓవృద్దురాలిని ఎత్తుకొని సర్కార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేయించారు. ఈకార్యక్రమంలో బోడుప్పల్ మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

**మొయినాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రైతుల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, బీఆర్ఎస్ పార్టీ మొయినాబాద్ మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకట రెడ్డి పేర్కొన్నారు. గురువారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకట రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి మొయినాబాద్ కేంద్రం నుండి మొయినాబాద్ ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా తరలివెళ్లి రైతుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు రైతు భరోసా, రుణమాఫీ రైతుల సమస్యలను పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మునీరాబాద్‌లో బాకీ కార్డులను పంపిణీ

**మేడ్చల్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణంతో పాటు గుండ్ల పోచంపల్లి డివిజన్ పరిధిలోని మునీరాబాద్ గ్రామంలో 1000 రోజుల పాలనలో 22 ఏ నిషేధిత జాబితాలో చేర్చిన వ్యవసాయ భూములను చేర్చడాన్ని ఖండిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇంటింటికి బాకీ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గణేష్ నేత చిట్టిమిల్ల,మద్దుల శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ కార్యాలయంపై దాడులపై నిరసన

**కొడంగల్‌రూరల్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బీజేపీ కార్యాలయాలపై దాడులకు పాల్పడడాన్ని నిరసిస్తు కొడంగల్‌లో గురువారం బీజేపీ నాయకులు కార్యకర్తలు ధర్నా నిర్వహించారు.

ఈ సందర్బంగా స్దానిక అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దాడులను తీవ్రంగా ఖండించారు. బీజేపీ కార్యాలయాలు,పార్టీ కార్యకర్తలపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలను విడనాడి ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యవహరించాలన్నారు. బీజేపీ కార్యకర్తలపై దాడులను సహించేది లేదని స్పష్టం చేశారు.

అనంతరం పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సత్యనారాయణకు వినతిపత్రం అందించారు. ఈ ధర్నాలో బీజేపీ కొడంగల్ మండల అధ్యక్షులు మురళీధర్‌రెడ్డి, మహేష్‌బాబు, ముకుందం తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదు

**కొడంగల్‌రూరల్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** అభివృద్ధి, సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదని కొడంగల్ టౌన్ ప్రసిడెంట్ కొడంగల్ నయ్యూం,మున్సిపల్ వైస్‌చైర్మేన్ శంకర్‌నాయక్,కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ దాము హెచ్చరించారు. గురువారం వారు కొడంగల్‌లోని సిఎం నివాసంలో విలేకరులతో మాటాడుతూ సిఎం రేవంత్‌రెడి,కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడి,మున్సిపల్ చైర్మేన్ నందారం ప్రశాంత్‌లపై మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు చేసిన ఆరోపణలను ఆయన ఖండించారుఇకపై సీఎం రేవంత్‌రెడ్డిపై అవాకులు చెవాకులు పేలితే ప్రజలే బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. సమావేశంలో మున్సిప్ కౌన్సిలర్ సయ్యద్ హమీద్,ఆసీఫ్‌ఖాన్,జి.రాము,దస్తప్ప,బుక్క నర్సింహ,అశ్వాక్,రమేష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లేడు చౌదరిగూడెం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఈసి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని జాకారం, తుమ్మ లపల్లి, గుర్రంపల్లి, వనంపల్లి తదితర గ్రామాలలో వీబిజిరామ్‌జి గ్రామ సభలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వీబిజిరామ్‌జి పథకం ద్వార రైతులకు అనేక పనులు చేసుకునె అవకాశం వుందని ఆయన అన్నారు. ప్రభుత్వం రైతుల పొలాలలో ఉచితంగ పనులు చేసుకునే అవకాశం కల్పిస్తుందని ఆయన పెర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టేంట్లు వినోద్‌కుమార్, కొండల్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.


### వెయ్యి రోజుల పాలన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ

## కాంగ్రెస్ నాయకుల బైక్ ర్యాలీ

**శామీర్‌పేట, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అలియాబాద్ మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున బైక్ ర్యాలీని నిర్వహించారు. గురువారం శామీర్‌పేట మండలం అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని వివిధ గ్రామాల్లో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బైక్ ర్యాలీని నిర్వహించి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా సంక్షేమ పథకాలను దశలవారీగ అమలు చేస్తుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నట్లు తెలిపారు. పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.



## శామీర్‌పేట ఓఆర్ఆర్ వద్ద పోలీస్ పెట్రోలింగ్



శామీర్‌పేట ఔటర్ రింగురోడ్డు వద్ద పెట్రోలింగ్ కోసం పరిశీలించిన పరిశీలించిన..మల్కాజ్‌గిరి ట్రాఫిక్-1 డిసిపి కె.రాహుల్‌రెడ్డి, పాల్గొన్న తిరుమలగిరి ట్రాఫిక్ ఎసిపి శంకర్‌రావు, తదితరుల దృశ్యం

**శామీర్‌పేట, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** శామీర్‌పేట ఓఆర్ఆర్ వద్ద పోలీస్ పెట్రోలింగ్ కనిపించేలా, ఔటర్ రింగురోడ్డు భద్రత, అత్యవసర ప్రతిస్పందనను బలోపేతం చేస్తూ ఏర్పాట్లను మల్కాజ్‌గిరి ట్రాఫిక్-1డిసిపి కె.రాహుల్‌రెడ్డి సందర్శించి పరిశీలించారు. గురువారం శామీర్‌పేట ఓఆర్ఆర్‌పై పెట్రోలింగ్ నిర్వాహణపై సంబంధిత పోలీసు అధికారులతో సమీక్షించారు. ఓఆర్ఆర్‌పై పెట్రోల్ మొబైల్స్ 1నుంచి 3వరకు ఉన్న సిబ్బందితో సంభాషించి ఓఆర్ఆర్‌పై సురక్షితమైన నిరంతరాయమైన ట్రాఫిక్ కదలికలను నిర్ధారించటానికి వారి విదులు, బాధ్యతల గురించి డిసిపి వివరించారు. పెట్రోలింగ్ సిబ్బందికి సూచించిన తమకు కేటాయించిన మార్గాలలో నిరంతరం గస్తీ కాస్తూ, తమ ఉనికిని స్పష్టంగా కనిపించేలా చూసుకోవాలని సూచించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే సమయాలలో, ప్రతి కూల వాతావరణ పరిస్థితిలో, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలలో ప్రత్యేకంగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు ఇతర అత్యవసర పరిస్థితితులకు తక్షణమే స్పందించి ఎటువంటి ఆలస్యం చేయకుండా ఆ సమాచారాన్ని ట్రాఫిక్ కంట్రోల్ రూమ్‌కు తెలియజేయాలని సూచించారు. నిర్దేశించిన ప్రకారం తగిన ప్రదేశాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలన్నారు. ట్రాఫిక్ పోలీసులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ట్రాఫిక్ ఎసిపి శంకర్‌రాజు, అల్వాల్ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ జి.పవన్‌కుమార్‌రెడ్డి, ట్రాఫిక్ అడ్మినిస్ట్రేషన్ ఇన్స్‌పెక్టర్ కె.రాజు, రోడ్ సేఫ్టీ వింగ్ ఇన్స్‌పెక్టర్ ఎస్.ప్రదీప్‌గౌడ్, ఐఆర్‌బి ఐడి పి.కోఆర్డినేటర్ బిశ్వజిత్‌సింగ్‌లు పాల్గొన్నారు.